ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3

శనివారం, సెప్టెంబర్ 20, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా , సెప్టెంబర్ 19,ఇల్లందు**

:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ మరియు సబ్

మిగతా 3లో

# ఐదు నెలలుగా జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్

**-ట్యాంక్ బండ్ కార్మికుల ఎదురుచూపులు**

**- బండ్ ఎదుట ఆందోళన**

**టీమీడియా, సెప్టెంబర్ 19, ఖమ్మం :** ఖమ్మం నగరంలో పర్యాటక ప్రదేశం అయిన లకారం ట్యాంక్ బండ్ సాయంత్రం అయితే కిటకిటలాడిద్ది. చిన్నాపెద్ద అందరూ వచ్చి అక్కడ కలియ తిరుగుతూ తినుబండారాలు తెచ్చుకొని తినటం చేస్తుంటారు. అంతేకాకుండా ఉదయం అనేక మంది వాకర్స్ ట్యాంక్ బండ్ ను చుట్టేస్తారు. ఇంత రద్దీగా ఉండే ఈ ట్యాంక్ బండ్ లో ఎక్కడా చెత్త, పిచ్చిమొక్కలు కనపడకుండా నిరంతరం పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు.. ఐదు నెలలుగా జీతాలు రాక అరిగోస పడుతున్నారు. జీతాలు రేపు ఇస్తాం, మాపు ఇస్తామని కాంట్రాక్టర్ కాలం ఎల్లదీస్తుండటంతో కార్మికులు లకారం ట్యాంక్ బండ్ ఎదురుగా ఆందోళనకు దిగారు.

ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్బండ్ చూడ్డానికి ఎంత ఆందంగా, పరిశుభ్రంగా ఉంటదో అందరికీ తెలిసిందే. ఉదయం వాకర్స్ నడవడానికి, సాయంత్రం సరదాగా తిరగడానికి జనంతో కిటకిటలాడిద్ది. అయితే, ఈ అందం, పరిశుభ్రత వెనుక పారిశుద్ధ్య కార్మికుల చెమట, కన్నీళ్లు ఉన్నాయని చాలామందికి తెలియదు. లకారం ట్యాంక్బండ్ ఎప్పుడూ శుభ్రంగా, పచ్చగా కనిపించడానికి కారణం ఈ కార్మికులే. ఎండనక, వాననక రోజంతా చెత్తా చెదారం తీస్తూ, పిచ్చిమొక్కలు లేకుండా చూసుకుంటరు. ఇట్ల కష్టపడి పనిచేస్తున్న వీళ్లకు జీతాలు మాత్రం సక్రమంగా అందుతలేవు. ఐదు నెలల సంది జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. జీతాల గురించి అడిగితే కాంట్రాక్టర్ మాత్రం రోజూ రేపు, మాపు అంటూనే వెళ్లదీస్తున్నాడని సమాచారం. ఐదు నెలలుగా జీతాలు లేకపోవటంతో కార్మికుల కుటుంబ పోషణ భారంగా మారింది. చేతిలో చిల్లిగవ్వ లేదు, ఇంట్లో తిండి గింజలు కొనుక్కోవాలి, పిల్లల బడి ఫీజులు, అప్పులు అన్నీ పెరిగిపోతుండటం వారికి ఇబ్బంది




కరంగా మారుతున్నది. కార్మికులకు సెలవులు కూడా లేకపోవటం విశేషం. పండగలైనా, ఆదివారమైనా పనికి రావాల్సిందే. ఒకవేళ ఏమన్నా సెలవు పెడితే, ఆ రోజు కూలి కట్ చేస్తున్నారు. 31 రోజులున్న నెలలో 30 రోజులకు, ఫిబ్రవరిలో 28 రోజులకు మాత్రమే జీతాలు ఇస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. రోజుకు రూ.300 కూలీకే తాము పనిచేస్తున్నామని కార్మికులు అంటున్నారు. అది కూడా సక్రమంగా ఇవ్వట్లేదని వాపోతుండ్రు. ఈ రోజుల్లో రూ.300 కూలీతో ఏం వస్తది? ఆ జీతం కూడా సమయానికి రాకపోతే మా బతుకులెట్ల? అని ప్రశ్నిస్తున్నారు. కనీస వేతనం కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నరు.ఈ క్రమంలోనే శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ ఎదురుగా కార్మికులు ఆందోళనకు దిగారు. కార్మికుల ఆందోళన విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్ ఫోన్‌లో మాట్లాడినట్టు తెలుస్తున్నది. రేపే జీతాలు ఇస్తాం, పనిలోకి పోవాలని సూచించినట్టు సమాచారం. చేసేదేమి లేక నిరసన విరమించిన కార్మికులు మళ్లీ పనిలోకి పోయిన్రు. అయితే తమ గోసను పట్టించుకొని వెంటనే జీతాలు ఇప్పించాలని కార్మికులు అధికారులను వేడుకుంటున్నారు.

మిగతా 3లో



## పోలీస్ అధికారులతో సమీక్ష

**టీ మీడియా, సెప్టెంబర్ 19 ,ముదిగొండ:**శిక్షల శాతం మరింత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. శుక్రవారం ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహారించాలి ఆదేశించారు.నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలని అన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ అధికారుల పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి, పనితీరును సమీక్షించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని, అదేవిధంగా, నేర పరిశోధనలు మరియు అరెస్టులలో సహాయపడే సిసిటివి కెమెరాలతో సహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. సైబర్ నేరాల ధోరణిని ఎదుర్కోవడానికి, అవగాహన మరియు నివారణను పటిష్టమైన సాంకేతిక చర్యలను అమలు చేయాలని అధికారులను కోరారు.విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనం నేర కార్యకలాపాలకు బలైపోకుండా నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. , చోరీ కేసుల్లో నిందుతులను అరెస్టు చేయడం, అలవాటు పడిన నేరస్థులను ట్రాక్ చేయడం మరియు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు అందించే యూరియా పంపింణి సమయంలో సమస్యలు తల్లెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, మురళి, ఎస్ఐ హరిత,ఎస్సై లు పాలొన్నారు.

# యూరియా కూపన్ల కోసం రైతుల ఆందోళన



**స్పృహ కోల్పోయిన ఏవో. బట్టు అశోక్ కుమార్**

**రైతులు ఒక్కసారిగా మీద పడడంతో ఘటన.**

**టీ మీడియా, సెప్టెంబర్ 19,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో యూరియా కూపన్ల పంపిణీ సందర్భంగా రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం రోజు యూరియా వస్తుందని సమాచారంతో గురువారం రాత్రి నుంచే విశాల సహకార పరపతి సంఘం వద్దకు రైతులు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుండి క్యూ లలో నిలబడి ఉన్న రైతులు, పంపిణీ ప్రారంభ దశలో హడావిడి చేయడంతో గందరగోళం నెలకొంది. కొన్ని సందర్భాలలో రైతులు తోపులాటలో కిందపడిన




సంఘటనలు కూడా నెలకొన్నాయి.సమస్యను అదుపులోకి తెచ్చేందుకు కారేపల్లి పోలీసులు జోక్యం చేసుకొని, మహిళా రైతులకు కార్యాలయంలో, మిగతా రైతులకు సమీప జిన్నింగ్ మిల్ వద్ద కూపన్లు అందేలా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో జిన్నింగ్ మిల్ వద్ద రైతుల రద్దీ, ఒక్కసారిగా మీద పడడం తో మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ స్పృహ తప్పి కింద

మిగతా 3లో

# భూ సేకరణ పనులు పూర్తి చేయాలి




**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సీతారామ ఎత్తిపోతల పురోగతిపై సమీక్ష**

**టీ మీడియా , సెప్టెంబర్ 19,ఖమ్మం:**ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు.సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు

మిగతా 3లో

# కనీస వేతనం 26,000 ఇవ్వాల ని డిమాండ్...



**టీ మీడియా సెప్టెంబర్ 19 కామేపల్లి:** తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్ (టి యు సి ఐ)ఆధ్వర్యంలో కామేపల్లి మండలం లింగాలలో ఉన్న కేజీబీవీ దగ్గర శుక్రవారం నాడు వర్కర్లను ఉద్దేశించి జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్,సంఘ అధ్యక్షులు జ్యోతి మాట్లాడుతూ సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కేజీబీవీలను వేలాదిమంది వర్కర్లు, నాన్ టీచింగ్ వెట్టి పని చేస్తూ విద్యార్థిని విద్యాభివృద్ధికి దోహదపడుతున్న వర్కర్ల జీవితాల్లో వెలుగులు లేవు. ధ్రుపరమైన బతుకులు బ్రతుకుతూ కనీస వేతనాలకు నోచుకోకుండా అక్కులు లేకుండా పనిచేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమానమేతో ఇవ్వాలని తీర్పించిన ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది జీతాలు ఉంటూ అదే పని రోజుకు 12 గంటలు 14 గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం 9750 జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటారు ఆ వెలుగులోనే సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ జ్యోతి ఏఎన్ఎం నాగేంద్ర కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి అనిత సునీత ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**టీ మీడియా , సెప్టెంబర్ 19, సింగరేణి (కారేపల్లి)** :మేకలతండా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు,మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ,డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్యా నాయక్, సూర్య,కనకదుర్గ,ప్రమీల, భవాని,కళ్యాణి,నీరజ,మానస,ద్రౌపతి,నాగమణి, భవాని, మోహన్, సక్రం, బాలు, భీమ,చంద్రయ్య, శ్రీరామ్, భాస్కర్ రావు ,తులసీదాస్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**-జిల్లా వ్యవసాయశాఖ అధికారి**

**టీ మీడియా సెప్టెంబర్ 19 కామేపల్లి:**
యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సినఅవసరం లేదని సరిపడా యూరియా ఉందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి అన్నారు. మండలంలో కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సబ్ సెంటర్ ముచ్చర్ల రైతు వేదిక లో శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా పంపిణీని పరిశీలించారు. ఈసందర్భంగా రికార్డుల పరిశీలన అనంతరం మాట్లాడుతూ కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయనవెంట మండల వ్యవసాయ శాఖ అధికారిని తారా దేవి ఏఈఓలు దీపక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబురు నాయక్ సొసైటీ సీఈఓ జి.నాగయ్య ఉన్నారు.



## సింగరేణి పాఠశాలను సందర్శించిన ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి

**టి మీడియా, సెప్టెంబర్ 19,పినపాక ప్రతినిధి:**మణుగూరు పివి కాలనీలో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలను శుక్రవారంసింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వెంకటాచారి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఎస్ ఓ 2 జి ఎం శ్రీనివాసచారి, జిఎం పర్సనల్ ఎస్. రమేష్ తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి గురించి, భవిష్యత్తులో పాఠశాల సీబీఎస్ఈ కొరకు చేపట్టబోయే ప్రణాళికలు గురించి చర్చించా రు. ఎడ్యుకేషన్ కార్యదర్శి వెంకటాచారి మాట్లాడుతూ, సింగరేణి పాఠశాల చాలా ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా విద్యార్థులకు ఎంతో అనువుగా ఉందని, పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు కూడా మంచి బోధనను అందిస్తున్నారని దానికి పదవ తరగతి ఫలితాలే నిదర్శనం అన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న అన్ని తరగతులను స్వయంగా పరిశీలించి విద్యార్థుల ప్రగతి గురించి తెలుసుకున్నారు, ఎన్ సిసి, స్పోర్ట్స్ మరియు సైన్స్ లాబరేటరీలను పరిశీలించి చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.పాఠశాలకు కావలసిన కంప్యూటర్లు అతి త్వరలో అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. ఫర్నిచర్ సరిపోకపోతే ఫర్నిచర్ కూడా కూడా అందిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆర్ కళ్యాణి, సీనియర్ ఉపాధ్యాయులు వేణు , మస్తానయ్య, వెంకన్న, ఎన్ సిసి ఏఎన్ఓ నరసింహా, గైడ్ కెప్టెన్ సరిత, పిటి సాహిద్, ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కి భారీ షాక్

**టి మీడియా, సెప్టెంబర్ 19,ముదిగొండ** :మండలంలో వార్ వన్ సైడ్ మరి కొద్ది రోజుల్లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనన్న మండల నాయకత్వం. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం బిఆర్ఎస్ నాయకులుతెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసినారుముదిగొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ మీగడ శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ మాజీ మండలం కమిటీ సభ్యులు వీరనారాయణ , వీరితో లక్ష్మి పురం గ్రామస్తులు ఈనెల 22 తారీకు నా ముదిగొండ గ్రామం లో భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనన్నారు.



## అన్న భార్యపై తమ్ముడు దాడి

**ఇరువురిపై కేసు నమోదు**

**టీ మీడియా , సెప్టెంబర్ 19,బూర్గంపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఆస్తి వివాదంలో ఒకరిపై ఒకరు విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు. తల్లి బంగారం పంపకం విషయంలో ఈ దాడి జరిగినట్లు తెలిసింది. అన్న నాగిరెడ్డి, వదిన పద్మపై తమ్ముడు రామకృష్ణారెడ్డి రాళ్లతో దాడి చేశాడు. ఈ ఘర్షణలో ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటుండగా తమ్ముడు రామకృష్ణారెడ్డి నాపరాయితో వదిన తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే స్పృహ కోల్పోయింది. తర్వాత అన్నయ్యపై కూడా దాడి చేయడంతో ఆయన కింద పడిపోయాడు. స్థానికులు వారిని వారించి గాయాల పాలైన వారిని చికిత్స కోసం భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న బూర్గంపాడు పోలీసులు దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



## పండుగల వేళ సదుపాయాలు కల్పించాలి

**- అమరేందర్ యాదవ్**

**టి మీడియా, సెప్టెంబర్ 19,పినపాక ప్రతినిధి:**
తెలంగాణ ఆడపడుచులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ, దేవి శరన్నవరాత్రులు, విజయదశమి సమీపిస్తున్న నేపథ్యంలో అశ్వాపురం మండలంలోని 24 గ్రామపంచాయతీలలో వీధిలైట్లు, పరిసరాల పరిశుభ్రత పూర్తిస్థాయిలో చేపట్టాలని ప్రత్యేక అధికారులను, పంచాయతీ కార్యదర్శులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.

బతుకమ్మ, దేవీ నవరాత్రుల ఉత్సవం, విజయదశమికి సుదూర ప్రాంతాల మహిళలు మెట్టినిల్లు నుండి పుట్టింటికి వచ్చే శుభ సందర్భంగా ఆదివారం ఎంగిలి పువ్వుతో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని, గ్రామపంచాయతీల ప్రజలు,మహిళలు,పిల్లలు ఎలాంటి విషపూరితమైన కీటకాలకు గురికాకుండా, పరిశుభ్రంగా లేని ప్రాంతాలను శుభ్రం చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేసి పండుగ వాతావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా ప్రత్యేక బాధ్యతతో సదుపాయాలను 2 .3 రోజులల్లోనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు రాక, పారిశుద్ధ్య కార్మికులు మానేసారని, చెత్తను తరలించే ట్రాక్టర్లు మూలన పడ్డాయని గ్రామపంచాయతీల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని ఎద్దేవా చేశారు. పండుగల ముందు సదుపాయాలు సమకూర్చకపోతే, కలిసి వచ్చే పార్టీలతో గ్రామ పంచాయతీల ముందు పెద్ద ఎత్తున ఈనెల 24వ తారీకున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీగా ఎన్.బలరామ్‌కు అవార్డు

**టీ మీడియా , సెప్టెంబర్ 19, కొత్తగూడెం**



సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు గురువారం సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును బలరామ్ స్వీకరించారు.



## తోటి కుటుంబం కు విద్యార్థికి సహకారం

**టీ మీడియా సెప్టెంబర్ 19 కామేపల్లి**:కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు మా క్లాసుమేట్ ఐనా గూడెం శెట్టిఉమా అనారోగ్యంతోస్వర్గస్తులై నారు ఆమె క్లాస్ మెంట్స్ అయినా పూర్వ విద్యార్థులు. ఈరోజు దశదిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఉమా తోటి విద్యార్థులు అందరి సహాయ సహకారాలతో అందించినటువంటి కొంత మొత్తాన్ని. అనగా 14 వేల రూపాయలు వారి కుమారుడికి నగదు రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనీ సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ. మనం ఇలాంటి సహాయ సహకారాలు చేస్తూ ముందు ముందు మన 2006 బ్యాచ్ విద్యార్థులు అందరికి ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ .. ఈ కార్యక్రమంలో మన బ్యాచ్ సభ్యులు అజ్మేరా శివ, యనమల రాజు, గంపల రఘు, బుట్టి షాహిన్, జక్కంపూడి సింధు, మేకల కమల, పాల్గొనడం జరిగింది.



## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి

**టి మీడియా, సెప్టెంబర్ 19,పినపాక ప్రతినిధి:**మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి కంభపు సూరిరెడ్డి గురువారం సాయంత్రం అశ్వాపురం మండలంలోని సీతారామ పురం గ్రామంలో వున్న మానవీయ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. మణుగూరు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పిల్లలు తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రేమాభిమానాలను కలిగి ఉండాలన్నారు. మానవీయ సంబంధాల్లోనే సుఖసంతోషాలు ఇమిడి ఉంటాయనే సత్యాన్ని అందరూ గుర్తించాలన్నారు. వృద్ధులకు పాలు, పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఆశ్రమం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి రమేష్ బాబు, కమటం వెంకటేశ్వరరావు న్యాయమూర్తిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, న్యాయవాదులు సరస్వతి, మధుసూదన్, సాంబశివరావు పాల్గొన్నారు.

## డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.

## రేపు, ఎల్లుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం

**టి మీడియా, సెప్టెంబర్ 19,పినపాక ప్రతినిధి:**

పినపాక మండలం ఈ.బయ్యారం ఫీడర్ లో రెండవ 33 కేవీ లైన్ పని జరుగుతున్నందున రేపు, ఎల్లుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక, కరకగూడెం మండలాల పరిధిలో గల అన్ని ఏరియా లలో రేపు, ఎల్లుండి ఉదయం 9గంటల నుండి ఒంటి గంట వరకు త్రీ ఫేజ్ కరెంటుకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. సింగిల్ ఫేజ్ కరెంటు మాత్రమే ఉంటుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

# అనారోగ్య సింగరేణి ప్రధాన ఆస్పత్రి



### -స్వచ్ఛతకు ఆమడ దూరం

**టీ మీడియా , సెప్టెంబర్ 19,కొత్తగూడెం**

: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి సంస్థ సి%డ%ఎండి ఎన్. బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమానికి పిలుపు ఇచ్చారు. అన్ని గనులు, ప్రధాన ఆస్పత్రిలో, డిస్పెన్సరీల్లో, డిపార్ట్మెంట్లలో, ఆఫీసుల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ రహిత సింగరేణి లక్ష్యంతో ప్లాస్టిక్ బదులుగా క్లాత్, జూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. సింగరేణి ప్రధాన ఆస్పత్రి స్వచ్ఛతకు ఆమడ దూరంలో ఉంది. ఫొటోలకు కోసం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారే తప్పా స్వచ్ఛత కోసం చేసిన కృషి నిల్.క్యాజువాలిటీ ముందు పేషెంట్లు వాడిన వస్తువులను అక్కడే పడేస్తున్నారు. ఆ ప్రాంతం మొత్తం చెత్తాచెదారంగా మారింది. క్యాజువాలిటీలో పేషంట్లను చూసేందుకు వచ్చిన వారికి, వారి సహాయకుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు అపరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయి. మల మూత్ర విసర్జనకు వెళ్లాలంటే జంకుతున్నారు. మహిళల పరిస్థితి చెప్పుకోలేకుండా ఉంది. మరుగుదొడ్ల కోసం



ఏర్పాటు చేసిన ట్యాంకుల్లో నీరు లేక, చుట్టుపక్కల పెరిగిన పిచ్చి మొక్కలతో భయాందోళన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్పత్రిలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోతే, చికిత్స చేయించుకోవడం కోసం వచ్చే వారేమో గాని వారి కోసం వచ్చే వారు, సహాయకులు జబ్బునపడే ప్రమాదం ఉంటుందంటున్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపు

### మిరియాల రంగయ్య

**టీ మీడియా , సెప్టెంబర్ 19,రామవరం :** సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సీ%డ%ఎండీతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికుల కోసం ఒప్పుకున్న డిమాండ్లపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని, అదేవిధంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35 శాతం లాభాల వాటాను కార్మికులకు కేటాయించాలని అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వట్టి కొండ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా, ముట్టడి చేసి జీఎం శాలెం రాజుకి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..సింగరేణి యాజమాన్యం అవలంభిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు.కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో కార్మికుల హక్కుల కోసం పోరాటం తప్పదని పేర్కొన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం పిలుపునిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, సత్తుపల్లి



కార్యదర్శి సుధాకర్, ఆఫీస్ బెరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, హీరాలాల్, కుర్రు రమేశ్, పిట్ కార్యదర్శిలు మధుకృష్ణ, కిశోర్, నర్సింహారావు, సౌజన్య, భరణి, సీనియర్ నాయకులు సురేందర్, మురళి, క్రిస్టోఫర్, గుమ్మడి వీరయ్య, కోటి, రవి, కుమారకృష్ణ, భుక్య రమేశ్, బ%శీ%డి వెంకటరమణ, కుమార్, మహిళా కార్మికులు పాల్గొన్నారు

## యూరియా కూపన్ల కోసం రైతుల ఆందోళన

పడిపోగా గమనించిన పోలీసులు వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని అధికారులతో సమీక్ష జరిపి ప్రశాంత వాతావరణంలో కూపన్ల పంపిణీ జరుగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి, ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏఈఓ లు,కామేపల్లి, రఘునాథపాలెం మండలాల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సేకరణ పనులు పూర్తి చేయాలి

ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మృతి

**టీ మీడియా, సెప్టెంబర్ 19, ముదిగొండ:**నూకల రాములు మరణం మమ్మల్ని ఎంతో దిగ్భ్రాంతి గురి చేసిందని ముదిగొండ మండలం టిడిపి కమటి నాయకులు, కార్యకర్తలు అన్నారు. మండల పరిధిలోని మేడేపల్లి గ్రామానికి చెందిన నూకల రాములు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఎన్నో ఎటు దొరుకు వచ్చిన టిడిపి పార్టీకి అండదండగా ఉంటూ పార్టీ భలోతానికి ఎంత కృషి చేశాడని ఆ పార్టీ నాయకులు మరొకసారి గుర్తు చేసుకున్నారు. నిన్న మధ్యాహ్నం ఖమ్మంలో గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలి పడిపోవడంతో స్థానికుల గుర్తించి హుటా హుటిన ఆసుపత్రి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. దీంతో నూకల రాములు మృతి చెందిన విషయం తెలియడంతో జిల్లా, మండలంలో టిడిపి నాయకులు, వివిధ పార్టీలు మండల నాయకులు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు. ఈ సందర్భంగా నూకుల రాములు స్వగ్రామమైన మేడేపల్లిలో ఈ రోజు మధ్యాహ్నం అంతక్రియలు జరగనున్నాయి. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కనపర్తి వీరబాబు, మండల నాయకులు బొడ్డు రామారావు, గుర్రం సంగయ్య, మాలికృష్ణ, వడ్డం రవి, నాదెండ్ల వీరబాబు, వేల్పుల మంగయ్య, వసంతరావు, గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీ ఎత్తున తరలి వచ్చారు.